

2లో.

# పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్

సుఫల

www.aksharamtelugudaily.com

అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 పేజీలు : 4




# ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తాం..

- అభివృద్ధి, సంక్షేమమే మా ధ్యేయం
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృత పర్యటన
- కాంగ్రెస్ శ్రేణులతో సమావేశాలు, వినాయక మండపాల్లో పూజలు, సింగరేణి వర్క్ షాప్ సందర్శన

2లో.

తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్షమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గురువారం ఆయన కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత సుజాతనగర్ పరిధిలోని సింగ భూపాలెం చెరువుకట్టను పరిశీలించారు. ఇటీవలి భారీ వర్షాలకు కట్ట కుంగిందని స్థానికులు తెలపగా.. ఎంపీ స్పందిస్తూ ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడారు. సత్వరమే మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రైతులు, గ్రామస్తులతో మాట్లాడుతూ.. అండగా ఉంటానని అభయమిచ్చారు. ఆ తర్వాత దంతెలబోరు పరిధిలో కిన్నెరసాని వరద ప్రభావంతో దెబ్బతిన్న కుటుంబాలను పరామర్శించారు. గంగాదేవి గుప్ప లో వరదలకు గల్లంతయిన జారే సాయికృష్ణ కుటుంబాన్ని ఓదార్చారు. ఆ తర్వాత పాల్వంచ, జగన్నాథపురంలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు.

● ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) కొత్తగూడెం

## ముంపు ప్రాంతాల్లో వేగంగా సహాయక చర్యలు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్): ముంపు ప్రాంతాల ప్రజలకు సహాయ, పునరావాస చర్యలు వేగంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా డివిజన్ నెం. 11, 16, 17, 28, 29, 30, 34, 35, 46, 47, 48, 59, 60 మొత్తంగా 13 డివిజన్లలో నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు. ఇట్టి డివిజన్లలో 14 బృందాలను ఏర్పాటుచేసి, 9,292 కుటుంబాల సర్వే చేపట్టి, డాటా ఎంట్రీ పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో స్వర్ణభారతి ఫంక్షన్ హాల్, దంసలాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ మహిళా కళాశాల, జూబ్లీక్లబ్ మొత్తం5 చోట్ల రిలీఫ్ క్యాంపులు ఏర్పాటుచేసి, 7,700 మందిని

మిగతా2 లో..



## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలి..

- కేంద్రం రూ.10వేల కోట్ల ప్యాకేజీని ప్రకటించాలి
- అశాస్త్రీయంగా నష్టం అంచనా పరిహారం పెంపుదల చేయాలి...
- కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని..

ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం: తెలంగాణలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఓదార్పు మాటలకు కేంద్రం పరిమితం కాకుండా తక్షణ సాయంగా రూ.10వేల కోట్లను ప్రత్యేక ప్యాకేజీగా ప్రకటించి తక్షణం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. వరదల సాయం పెంపుదల మిగతా2 లో..

## ఊరుకుచుట్టిన బడ్డీ పంచాయితీ

- మహిళకు అన్యాయం
- రాజకీయానికి దాసోహం
- అధికారుల తీరుపై అనుమానాలు

వివరాలు 2 లో...



ములుగు/నూగూరు వెంకటాపురం/అక్షరం న్యూస్: మండలంలో అపరిష్కృతంగా ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ ఓ మహిళ కుటుంబ పోషణకు ఏర్పాటు చేసుకున్న బడ్డీ మూడు రోజులుగా ప్రధాన సమస్యగా మారింది. గడప దాటని రాజకీయ నాయకుల కబంధ"హస్తం"లో చిక్కుకొని విలాసాలకు బానిసై దారిదోపిడీ దారులుగా మారిన కొందరు బడ్డీ సమస్యను ఊరు సమస్యగా మార్చేశారు. రాజకీయ నాయ కుల అండతో మండల అధికారులను తప్పుదోవ పట్టించి పావులుగా చేసుకుని మహిళ ఉపాధిని కొల్లగొట్టేందుకు రచ్చ చేశారు. ఈ సమస్య చిలికి చిలికి గాలి గాలి వానలా మారింది.

## ఏడు నెలల పసి పాప మృతి..

- డాక్టర్ నిర్లక్ష్యం అంటూ కుటుంబ సభ్యుల ఆగ్రహం
- డాక్టర్ పై దాడి, ఆసుపత్రి ఫర్నిచర్ విధ్వంసం..
- ఆసుపత్రి ఎదుట నిరసన

పెద్దపల్లి ప్రతినిధి అక్షరం న్యూస్: ఏడు నెలల పసిపాప మృతి చెందడంతో అందుకు డాక్టర్ కారణమంటూ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ డాక్టర్ పై దాడి చేయడం కాకుండా ఆస్పత్రి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి పట్టణానికి చదిన ఏడు నెలల చిన్నారి అనారోగ్యంతో బాధపడుతుండగా పట్టణంలోని సాయి సిద్ధార్థ హాస్పిటల్లో చేర్పించారు. పాప పరిస్థితి విషమంగా ఉండడంతో మిగతా2 లో..



# ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని.. సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు.

**వినాయక మండపాల్లో పూజలు..**

కొత్తగూడెం లోని హనుమాన్ బస్తీ లో వినాయక మండపానికి వెళ్లి ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఇంకా పాల్వంచలోని గాంధీబొమ్మ సెంటర్, జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాల ప్రాంతం, కాంట్రాక్టర్స్ కాలనీల్లో విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. ప్రజలంతా బాగుండాలని మొక్కుకున్నారు.

**సింగరేణి కార్మికులతో.. చెమ్మాస్ చేతబట్టి**

కొత్తగూడెం లోని సింగరేణి ఏరియా వర్క్‌షాప్ ను ఖమ్మం



ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా బొగ్గు తవ్వకమప్పుడు కార్మికుల మాదిరిగా హెడ్ ల్యాంప్ టోపీని ధరించి, చమ్మాస్ చేతబట్టి వారితో మాట్లాడారు. ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని ప్రకటించారు.



**డాక్టర్ విజయేందర్ రావుకు నివాళి..**

కొత్తగూడెం లో ప్రముఖ ఆర్థో వైద్యులు విజయేందర్ రావు మృతి చెందగా ఎంపీ రఘురాం రెడ్డి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస రావు, కోనేరు చిన్ని, ఆళ్ళ మురళి, కొప్పుల చంద్రశేఖర్, కొండా వెంకన్న, నాగేంద్ర త్రివేది, డాక్టర్ శంకర్ నాయక్, చీకోటి కార్తీక్, నూకల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 12 (అక్షరంన్యూస్):** పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ జిల్లాలోని ఎంపీడీవోలు, తహసిల్దారులతో పెండింగ్ ధరణి సమస్యలు, ఇతర క్లెయిమ్స్, మీసేవ సర్టిఫికెట్లు, కోర్టు కేసులు, పారిశుధ్య నిర్వహణ, ఇంటింటి జ్వరం సర్వే, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్‌లి మాట్లాడుతూ, మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించాలని, మీసేవ ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో వాటిని పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. మండల పరిధిలో పెండింగ్ కోర్టు కేసుల వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. మండలాల పరిధిలో జ్వరాలు వ్యాప్తి చెందకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట ఇంటింటి సర్వే చేపట్టాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. స్లాట్, క్లెయిమ్స్ పెండింగ్ పై రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్ , వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కే.రాం గోపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత , జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలి




(మొదటి పేజీ తరువాయి)

చేయాలని, జాతీయ విపత్తుగా గుర్తించాలని సిపిఐ -ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన -సాంబశివరావు మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో ఆగస్టు 30, 31 తేదీలలో రికార్డు స్థాయిలో వర్షం కురిసిందని దీంతో తెలంగాణలోని పలు ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నష్టం -వాటిల్లిందన్నారు. మున్నేరు. ఆకేరు పరివాహక ప్రాంతంలోని నివాస గృహాలు, వ్యవసాయ భూములు దెబ్బతిన్నాయన్నారు. ఆకస్మాత్తుగా -వరదలు రావడంతో కట్టు బట్టలతో ప్రజలు బయటపడ్డారని సాంబశివరావు తెలిపారు. నది పరివాహక ప్రాంతాల్లో భూములు సాగుకు పనికి రాకుండాపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరదల్లో నది పరివాహక ప్రాంతాల్లోని ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ - వరదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన కోరారు. వరదలు సంభవించినప్పుడు నష్టం అంచనా -అశాస్త్రీయంగా ఉందని నష్టపోయిన ప్రజలకు కనీస ఊరట కలిగించే రీతిలో పరిహారం లేదన్నారు. ఎకరం పంట నష్టం జరిగితే రూ. 10వేలు ప్రకటించిన ప్రభుత్వం అసలు సాగుకు పనికిరాకుండాపోయిన భూములకు రూ. 10వేలు ఏ మూలకు సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. -ఎకర పంటకే ఇప్పటికీ రూ. 25వేల నుంచి రూ. 40వేల వరకు ఖర్చు చేశారని రూ. 10 వేలు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేయడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. పెట్టుబడి ఆధారంగా పరిహారం ప్రకటించాలని ఇంట్లో వస్తువులు, జరిగిన నష్టాన్ని బట్టి పరిహారం ఇవ్వాలని పూర్తిగా దెబ్బతిన్న ఇండ్ల స్థానంలోనే ఇందిరమ్మ ఇండ్లను, ముంపుకు గురికాని ప్రాంతాలలో కేటాయించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. సాగుకు పనికి రాకుండాపోయిన భూములకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులతో అంచనా వేయించి పరిహారం ప్రకటించాలన లేదంటే ప్రభుత్వమే సాగుకు లాకి అయ్యేవిధంగా భూములను తయారు చేసి ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఇండ్లు -నష్టపోయిన వారికి రూ. 30 వేల పరిహారం ఇవ్వడంతో పాటు పేదలకు రెండు నెలల పాటు నిత్యావసర వస్తువులను అందించాలని, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజులు భరించేవిధంగా చర్యలు తీసుకోవాలని సాంబశివరావు కోరారు. రూ. 10వేల కోట్ల ప్యాకేజీని కేంద్రం ప్రకటించని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆయన ప్రకటించారు. రాష్ట్ర -వ్యాప్తంగా పలు చెరువులకు గండ్లు పడ్డాయని గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. సాగర్ కాలువకు -ఎరువులు, విత్తనాలు ఉచితంగా అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సానుభూతి మాటలకు పరిమితమై పరిహారం ప్రకటించకపోతే మరోసారి -పడిన గండ్లను పూడ్చి వేయాలని గడిచిన మూడు రోజులుగా వాతావరణంలో మార్పు వచ్చిందని ఈ మార్పును సద్వినియోగం చేసుకుని గండ్లను పూడ్చి త్వరిత గతిన సాగునీటిని అందించేందుకు కాలువలకు నీటిని వదలాలని ఆయన కోరారు. పూర్తిగా నష్టపోయిన రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేసి పాలనను స్తంభింపజేస్తామని సాంబశివరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ - సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, బిజి క్లెమెంట్, తాటి వెంకటేశ్వరరావు? సిహెచ్ సీతామహాలక్ష్మి, అజ్మీర రామ్మూర్తి, మిడిక టి వెంకటరెడ్డి, దండు ఆదినారాయణ, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, పలువురు మండల కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో వేగంగా సహాయక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

అక్కడకు తరలించి, వసతితో పాటు, 9 రోజులపాటు భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 13 వైద్య శిబిరాల ఏర్పాటు చేసి ఫీవర్ సర్వే చేపట్టామన్నారు. ప్రతి పునరావాస కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఉచిత వైద్య సేవలు, మందుల పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. 28 వేల నిత్యావసర వస్తువులు, బ్లాంకెట్లు, దుస్తులు ముంపు బాధితులకు పంపిణీ చేసినట్లు కలెక్టర్ అన్నారు. 14 బృందాలు ఏర్పాటు చేసి, దెబ్బతిన్న ఇండ్ల సర్వే చేపట్టామన్నారు. పారిశుధ్య చర్యల పరంగా పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. మొత్తం 980 పారిశుధ్య కార్మికులను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులకు ఏర్పాటుచేశామన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ నుండి 650, గ్రేటర్ వరంగల్ నుండి 150, నల్గొండ నుండి 50, వివిధ గ్రామ పంచాయతీల నుండి 130 మంది ఇందులో ఉన్నారన్నారు. 37 జేసిబిలు, 60 ట్రాక్టర్లు, 59 వాటర్ ట్యా%శీ%కర్లు, 30 స్వచ్ఛ ఆటోలు పారిశుధ్య పనులకు వినియోగించినట్లు కలెక్టర్ అన్నారు. ఫైర్ ఇంజన్ల ద్వారా రోడ్లు, ఇండ్లలోని బురద తొలగింపు ప్రక్రియ చేపట్టామన్నారు. త్రాగునీటి సరఫరా పునరుద్ధరణ వేగంగా పూర్తి చేశామన్నారు. వరదల కారణంగా దానవాయిగూడెం ఎంఎల్డి దెబ్బతిని పనిచేయకపోవడంతో, ప్రత్యామ్నాయ ఏర్పాట్లుగా 559 బోర్ వెల్స్, 78 పవర్ బోర్లు, 9 నగరపాలక సంస్థ స్వంత, 13 అద్దె, 40 గ్రామ పంచాయతీల నుండి వచ్చిన వాటర్ ట్యా%శీ%కర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టామన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకై బ్లీచింగ్ చల్లడం, కీమోఫాస్ స్ప్రే చేయడం, నీటి నిల్వల వద్ద ఆయిల్ బాల్స్ వెదజల్లడం చేస్తున్నట్లు ఆయన అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ పై సాంస్కృతిక సారథి కళాకారులు, మెప్మా, ఆశా వర్కర్లచే ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటికి అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ప్రజల్లో చైతన్యం తెస్తున్నట్లు ఆయన అన్నారు. ముంపు ప్రాంతాల్లో వరదల కారణంగా సర్టిఫికెట్లు, విలువైన పత్రాలు కోల్పోయిన వారికి అందజేయుటకు 8 ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి, సర్టిఫికెట్లు కోల్పోయిన వారినుండి దరఖాస్తుల స్వీకరణ బుధవారం నుండి చేపట్టామన్నారు. వారం రోజుల పాటు దరఖాస్తులు స్వీకరించి, రెండోవారంలో సబంధిత శాఖలచే సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, ప్రజలు జాగ్రత్తలు తీసుకొని, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ అన్నారు.

## ఏడు నెలల పసి పాప మృతి..

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అయితే చిన్నారి మృత్యువాత పడడంతో కుటుంబ సభ్యులు బంధువులు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. పెద్దపల్లి సాయి సిద్ధార్థ ఆసుపత్రి డాక్టర్ కొక్కుల రాజేష్ చేసిన వైద్యం వికటించడం వల్ల పాప మరణించిందని కుటుంబ సభ్యులు బంధువులు పట్టణంలోని సాయి సిద్ధార్థ హాస్పిటల్ పై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. అలాగే ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ కొక్కుల రాజేష్ పై భౌతిక దాడికి పాల్పడ్డారు. భయంతో డాక్టర్ బయటకు పరిగెత్తిన వదలకుండా వెంబడించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అనంతరం ఆస్పత్రి ఎదుట గంటలపాటు ఆందోళన నిర్వహించారు. పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ తోపాటు సిఐ, ఎస్ఐలు ఆస్పత్రికి వచ్చి నిరసన చేస్తున్న వారిని వారించే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి ప్రధాన రహదారిపై ఉన్న సాయి సిద్ధార్థ ఆసుపత్రి ఎదుట ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## డాక్టర్ పై దాడిని ఖండించిన ఐఎంఏ

(మొదటి పేజీ తరువాయి)

**నేడు ప్రైవేట్ ఆస్పత్రుల బందుకు పిలుపు**

పెద్దపల్లి పట్టణంలోని సాయి సిద్ధార్థ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ రాజేష్ పై దాడిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రమాకాంత్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి ఒక వినతి పత్రం అందజేశారు. సాయి సిద్ధార్థ డాక్టర్, ఆసుత్రి పై దాడికి నిరసనగా పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం ప్రైవేట్ ఆస్పత్రిలో బందుకు ఐఎంఏ పిలుపునిచ్చింది.

## ఊరుకుచుట్టిన బడ్డీ పంచాయితీ?

(మొదటి పేజీ తరువాయి)

దీంతో పంచా యతీ అధికారులు మురుగు కాలవలను ఆక్ర మించిన చిరు వ్యాపారస్తులకు నోటీసులను అందజేశారు.చిరు వ్యాపారస్తులు రోడ్డు పాల య్యేలా తయారైంది.వారి కుటిలయ త్నాలు ఫలించక పోయేసరికి చివరకు కుల సమస్యగా చిత్రీక రించారు.లక్షల రూపాయలు ముందస్తు చెల్లింపులు చెల్లించలేక,వేళల్లో అద్దెలు కట్టలేక రహదారినే నమ్ముకుని కుటుంబ భారాన్ని మోస్తున్న చిరు వ్యాపారస్తుల జీవనోపాధికి ప్రాణసంకటమయ్యేలా చేశారు.వినియోగ దారుడి ప్రాధాన్యత,అవసరాలకు అనుగుణంగా వ్యాపారస్తులు విక్రేతలను పెంచుకోవాలి.కుల వర్గ వర్ణ లింగ ప్రాంత భేదాలపై వ్యాపారాలు ఆధారపడవనేది ఉన్నత విద్యావంతులమని చెప్పుకు తిరిగే మందబుద్ధి గల జ్ఞాన వంతులు అర్థం చేసుకో వాలి.అంటరానితనం అస్పృశ్యత పదాలతో సానుభూతి పొంది వ్యాపారం చేయలే మన సత్యాన్ని గ్రహించాలి.వ్యాపారంలో ప్రజల మన్ననలు పొంది వ్యాపార అభివృద్ధి చేసు కోవాలి.కాని క్షుద్బుద్ధి తో పక్కవారిని కొల్లగొట్టి నేను బాగుంటే చాలనుకుంటే నష్టం వాటిల్లు తుందని వివేకాన్ని గ్రహించలేని చిల్లర బ్యాచ్ మహిళపై చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. మహిళ తన స్వశక్తితో కుటుంబాన్ని పోషిం చుకొని పదిమందికి ఆదర్శంగా నిలబడాలను కున్న ఆమె ఔన్నత్యాన్ని కించపరిచే విధంగా.. ఆర్థిక స్థితిగతులను బేరీజువేస్తూ...బడ్డీ లేపేయా లని దుర్బుద్ధితో కుల రాజకీయానికి చిల్లర బ్యాచ్ తెర లేపారని మాజీ ఎంపీటీసీ రామెల్ల లక్ష్మి,భారతీయ జనతా పార్టీ నాయకులు రామెల్ల శేఖర్ ఆరోపించారు.మహిళకు అన్యాయం జరిగితే భారతీయ జనతా పార్టీ తరఫున అండగా నిలబడతామని గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.గడప దాటని కొందరు రాజకీయనాయకుల అండదండలతో అధికారులను తప్పుదోవ పట్టించి కులంరంగు పూని మహిళ వ్యాపారాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు.వ్యాపారంలో పోటీ సహజమని పోటీని అధిగమించడానికి నూతన ప్రణాళికలు రచించుకోవాలి గాని దుర్బుద్ధితో శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టే విధంగా కులం వర్గం పేరుతో లాభం పొందాలని చూడకూ డదన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని అధికారులు రాజకీయ నాయకులు ఉపన్యా సాలు ఇస్తే సరిపోదని స్వశక్తితో ఎవరిపై ఆధార పడ కుండా జీవించే మహిళలకు అండగా నిల బడాలని అన్నారు.ఏండ్ల కాలంగా మండల కేంద్రంలో ప్రధాన రహదారిని ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించిన బడాబాబులు వ్యాపార స్తులు అధికారుల కంటికి కనపడలేదా అని ప్రశ్నించారు.మూడు రోజుల క్రితం మహిళ జీవనోపాధి కోసం బడ్డీ ఏర్పాటు చేసుకున్న ప్పుడే చట్టం న్యాయం గుర్తొచ్చిందా అని అధికారుల వ్యవహార శాలిపై తీవ్ర ఆక్షేపన వ్యక్తం చేశారు.చిల్లర బ్యాచ్ వెనుక గడప దాటని నాయకుల "హస్తం"ఉండబట్టే మహిళ ఉపాధిపై కుల రంగు పూనుతున్నారని విమ ర్శించారు. మహిళ జీవనోపాధి విషయంలో కులానికి వ్యాపారానికి సంబంధం ఉంటుందా అన్నారు.వ్యాపారంలో కుల ప్రస్తావన తేవడం భవిష్యత్ పరిణామాలకు ప్రమాదమన్నారు. కులం పేరుతో మహిళలను బెదిరించడం సరికాదన్నారు.జరుగుతున్న పరిణామాలను అధికారులు రాజకీయ నాయకులు గమనించి సానుకూల వాతావరణం నెలకొనేలా చూడాలని కోరారు.వ్యాపార విషయంలో కుల సంఘాల పేరుతో మహిళలను బెదిరిస్తే భారతీయ జనతా పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేయ డానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 12 / అక్షరం న్యూస్** : మణికొండలోని మహదేవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక శరన్నవరాత్రి ఉత్సవాలలో నాగేందర్ కుటుంబ సభ్యుల ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభావతి, మహాలక్ష్మి, మంజుల, మాధవి, గీతా, జ్యోతి, లహరి, మమత, జగదీశ్, యుగెందర్, వంశీ, పవన్, రితీష్, రుద్ర, గణేష్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను కలిసిన పెద్దపులికిషన్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 12 / అక్షరం న్యూస్** : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో పార్టీ దూసుకెళ్లడం ఖాయమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్ అన్నారు. గురువారం మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా అందరం కలిసి మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో పని చేస్తామన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు చొరవతో పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నే గండయ్య, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ముంగి జైపాల్ రెడ్డి, గండిపేట్ మండల అధ్యక్షులు అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఐటిలో హ్యాకథాన్ - 2024



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 12 / అక్షరం న్యూస్** : గండిపేట్ మండల పరిధిలోని ఎంజిఐటీలో హ్యాకథాన్ - 2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యాన్ని పెంపొందించవచ్చు అన్నారు. అన్ని జట్లు మంచి ప్రదర్శన చూపించారని అన్నారు. విజేతలకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం ఈ కార్యక్రమంలో 103 జట్లు పాల్గొనగా అందులో 25 జట్లు వివిధ ప్రముఖ సంస్థల జ్యూరీ సంస్థలు ఎంపిక కాబడ్డాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే సుధాకర్ రెడ్డి, సిఎస్సి విభాగం హెడ్ డాక్టర్ సి ఆర్ కే రెడ్డి, డాక్టర్ శ్యాంసుందర్ పబ్బోజు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**- వంగర ఎస్ఐ దివ్య**

**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 12(అక్షరం న్యూస్):** సైబర్ నేరాలపై విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలని, ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీటీంలకు సమాచారం అందించాలని వంగర ఎస్సై దివ్య సూచించారు. సైబర్ నేరాలు, షీటీంలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం పీవీ రంగారావు బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, బాధ్యతతో వ్యవహరిస్తూ చదువుపై దృష్టి పెట్టాలని విద్యార్థినులకు సూచించారు. విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు తెలుగుపై మమకారాన్ని పెంపొందించాలి

**- ఐటిడిఏ పిఓ బి రాహుల్**

**- తెలుగు భాష పై తన మమకారాన్ని కవిత రూపంలో వెల్లడించిన ఐఏఎస్ అధికారి**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 12/ అక్షరం న్యూస్ :** గిరిజన విద్యార్థినీ విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించడానికి మరియు తెలుగు భాష పై మక్కువ పెంచుకోవడానికి వారికి తెలుగు భాషలోనీ ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఈ కవితను రూపొందించడం జరిగిందని ఐటీడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ (ఐఏఎస్) అన్నారు.



### - :తెలుగు-మన వెలుగు:-

నాగబు అనే తొలి పదంతో శాసనాలలో నిక్షిప్తమై
నన్నయ్య నానరు చిరార్ధసూక్తితో అక్షర రూపం దాల్చి
జాను తెనుగుతో జనులకు పట్టముగట్టిన
పాల్కురికి పట్టున జేరి
తిక్కన నానా రసాభ్యుదయో నడకలు నేర్చి
శ్రీనాధుడి కావ్యాలతో, చాటు కవితలతో
కనువిందు చేసి
పోతన సహజ ధార వెలసితముతో భక్తి
మార్గమునొంది
రామదాసు భజన స్వరనామాలికలతో లోగిళ్లకు
చేరి
స్వప్రదిభాజాన్యమైన సకపోక కల్పితమైన
వర్ణనలతో ప్రబంధంగా పరిడవిల్లి
యక్షగాన ఒరవడితో వీధుల వెంట విహరించి
జానపద కళలతో సామూహిక గానల సమూహా
సమ్మోహనంగా మారి
నాటక, నాటిక, కథ, కథానిక, నవల, గేయ,
పద్య, వచన కవితలుగా వడివడిగా సాగి
కందుకూరి, గురుజాడల, సంఘ
సంస్కరణభిలాషకు అభివృద్ధిగా నిలిచి
రాయప్రోలు, చిలకమర్తుల, జాతీ యోద్యమ
సాహిత్యంతో నవనాడులు కదిలించి
విశ్వనాథ వారి నవ్య సాంప్రదాయంతో మేలి
కలయిక గావించి
కన్నీటి కథలను సమన్వయం సేయ జాషువా
వారిచే ఆర్ధ్రతను ఆపాదించుకొని
స్వచ్ఛందప్రణయ, స్వేచ్ఛ ప్రియత్వముతో
కృష్ణశాస్త్రి కలలో విహరించి
కార్మిక లోకపు కల్యాణానికి, శ్రామిక లోకపు
సౌభాగ్యానికి కవితాయుధంగా శ్రీ శ్రీ పదను
పొంది
లక్ష నక్షత్రాలు రాలందే ఉజ్వల వుదయం
ప్రవహించదు అంటూ జ్వాలాముఖిల వెలుగొంది
నిజాన్ని నిర్భయంగా కపటం లేని చిరునవ్వు
చిందించే సమాజం కోసం అహోరాత్రులు
ఆరని అగ్నిలో నడిచిన,
ఆత్మలోంచి పలుకుతున్న దిగంబర గొంతుకలుగా
మారి
మట్టిలో పుట్టిన సారం నా ప్రతిభ అంటూ
ఎడ్లూరి సుధాకర్ సమసమాజ స్థాపన కై
సహకరించి
మేం పాలిచ్చి పెంచిన జనంలో సగమే, మమ్మల్ని
విభజించి పాలిస్తోందని, పురుషాదిక్య సమాజ
విలువలను ప్రశ్నిస్తూ,
స్త్రీవాద గొంతుకయై
ఏడుగురు అన్నలు ఉయ్యాలో, ఒక్కతే చెల్లెలు
ఉయ్యాలో అంటూ కుటుంబ విలువలు
ఓనరుస్తూ
చిత్తుచిత్తులగుమ్మ శివుడు ముద్దులగుమ్మ అంటూ
పండుగ కోలాహాలాల్లో పాలుపంచుకుంటూ
పగటి వేషాలలో, బుర్ర కథలతో, వీధి
బాగోతాలతో, ఒగ్గు కథలతో కాలానుగుణ
సమకాలిన రాజకీయ, సాంఘిక పరిస్థితులను
సమాలోకనం చేస్తూ
సంక్షిప్తం, పదునైన భావాలతో సామెతల,
తికమక పెడుతూ ప్రశ్నించే పొడుపు కథల
రూపాలతో వినోదాన్నిస్తూ
(తెలంగాణ ఉద్యమానికి ఊపిరి లూధడంలో)
తెలంగాణ గ్రంథ సమూహారాలు అపార సంపద
నిలయాలనిన కొమర్రాజు నిక్షేపాలతో
తెలంగాణ ఉద్యమ వీచికగా నిలిచిన సురవరం
ప్రతాపరెడ్డి గోల్కొండ పత్రికలో వ్యాసాల
వ్రాతలుగా
నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ
దాశరథి రచనలలో స్ఫూర్తిప్రదాతయై
తెలంగాణ ప్రజల సంఘర్షణకు వట్టి కోటి వారి
రచనలలో నిలువెత్తు రూపమై
ఈ ఊరు మనదిరో, ఈ నేల మనదిరా అని
అంజయ్య తో అందర్నీ కలిపి ముందుకు
సాగిస్తూ
తెలంగాణ బిడ్డ సినారె జ్ఞానపీఠ మేక్కడానికి
విశ్వంభర పలుకులై సహకరిస్తూ
పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా,
పోరు తెలంగాణ మా అంటూ తెలంగాణ
ఉద్యమోక్తికి గద్దర్ పాట రూపమై
గల్లీ చిన్నది, గరీబోళ్ల కథ పెద్దది అనే వాస్తవిక
సమాజ ధోరణిని గోరేటి కళ్ళలో ప్రతిబింబిస్తూ
జయ జయహే తెలంగాణ జననీ జన
జనకేతనం అంటూ అందెశ్రీ గీతంతో మన
అస్తిత్వ పతాకానికి ఆయువు పోస్తూ
అక్షర రూపం దాల్చిన సిరా చుక్కా లక్ష మెదళ్లకు
కదలిక అంటూ తెలంగాణ మాండలికానికి
ఊపిరిలోదిన కాళోజి కల నెరవేరుస్తూ వస్తున్న
మన మాతృభాష తెలుగు మన కన్నీ ఇచ్చింది
తరతరాల విలువలకు సజీవ సాక్ష్యం
కష్టసుఖాలు పంచుకోవడానికి కమ్మని నేస్తం
ఆప్యాయతను అందించడానికి అనువైన సాధనం
మన ఉనికికే ప్రతిరూపం మన భాష
పరభాషను అవసరానికి అందిపుచ్చుకొని, మోజు
మాత్రం వదలరా
కమ్మనైన అమ్మ భాషను ఆదరించి
అందలమెక్కించరా
దేశభాషలందు తెలుగు లెస్స
దేశభాషలందు తెలుగు లెస్స
ప్రజాకవి కాళోజి నారాయణరావు గారి జయంతి-తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ఈ కవితను విద్యార్థిని విద్యార్థులకు విపులంగా వివరించడం జరిగిందని ఆయన అన్నారు.

# ముంపు బాధిత విద్యార్థులకు పుస్తకాల పంపిణీ





**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 12 (అక్షరంన్యూస్):** గత వారం ఖమ్మం ను ముంచెత్తిన వరదలతో సర్వం కోల్పోయిన విద్యార్థులకు తమ వంతు గా పుస్తకాలను పంపిణీ చేసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రకృతి వైపరిత్యాలు విద్యకు ఆటంకం కాకూడదనే సదుద్దేశం తో తమ కళాశాల విద్యార్థుల సహకారంతో స్థానిక సారథి నగర్ లో ని ప్రభుత్వ జూబ్లీ పుర పాఠశాల తో పాటు వేంకటేశ్వర నగర్ లోని పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశామని కృష్ణ తెలిపారు. తమ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గతవారం ముంపు ప్రాంతాలలో అన్నదానం నిర్వహించామని, తరగతులు మొదలవటంతో అవస్థలు పడుతున్న విద్యార్థులకు అండగా పుస్తకాల పంపిణీ చేపట్టామని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా"జి.ధాత్రి తెలిపారు. తామ విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోట రామారావు మరియు ఏం. ఈ.ఓ. రాములు తమకు సహకరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా"జి.రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పుస్తక పంపిణీకి ముందుకు వచ్చిన కళాశాల విద్యార్థులకు వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు వరద ముంపు ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన..













**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 12 (అక్షరంన్యూస్):** ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందం గురువారం రెండో రోజు జిల్లాలో పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వైజర్ కల్నల్ కెపి. సింగ్ నేతృత్వంలో మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప, ఎస్కె. కుష్వాహ, టి. నియాల్ కన్సన్, డా. శ్రీ శశివర్ధన్ రెడ్డి లతో కూడిన కేంద్ర బృందం ముగ్గురు చొప్పున రెండు బృందాలుగా జిల్లాలో పర్యటించింది. మొదటి బృందం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి రాజీవ్ గృహకల్ప, ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్ మున్నేరు బ్రిడ్జి, మోతీనగర్ ప్రాంతాల్లో, రెండో బృందం ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెం, తల్లంపాడు-తెల్దారుపల్లి, తనగంపాడు, నగక్రంలోని ప్రకాష్ నగర్ లలో పర్యటించి, భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసింది. ముంపు ప్రాంతాల్లో తిరుగుతూ, మున్నేరు ఉధృతిని, ప్రవాహం ఏ మేరకు వచ్చింది, ప్రవాహం ఎంత సమయం మేర నిలిచింది, నష్ట వివరాలను ఫోటో ఎక్జిబిషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కేంద్ర బృందానికి వివరించారు ఎం దెబ్బతిన్న ఇండ్లు, సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలను కేంద్ర బృందం కలిసి, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గనులు, భూగర్భ ఖనిజాల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ పర్యటించారు. భారీ వర్షాలు, వరదల విధ్వంసాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించినట్లు, ఫోటో ఎక్జిబిషన్ ద్వారా ఆరోజు విలయాన్ని కళ్ళకు కట్టినట్లు అర్థం అవుతుందని, జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు కేంద్ర బృందానికి నాయకత్వం వహించిన కల్నల్ కే.పి. సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అఖిలేష్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, ఆర్డీవోలు జి. గణేష్, రాజేందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుభాని ఖాన్ ను సన్నానించిన జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు..



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 12 (అక్షరంన్యూస్):** ప్రకాష్ నగర్ వంతెన పై మున్నేరు వరద ఉధృతతో ఉధృతలో చిక్కుకున్న తొమ్మిది మంది ప్రాణాలను కాపాడి కాపాడిన శుభాని ఖాన్ ను తమ ప్రాణానికి తెగించి పోతే తాను ఒక్కడే పోతా వస్తే 10 మంది వస్తాం అని ధైర్యం తో ప్రకాష్ నగర్ వంతెన పై మున్నేరు వరద ఉధృతలో చిక్కుకున్న 9 మంది ప్రాణాలు కాపాడిన జెసిబి డ్రైవర్ సుభాని ఖాన్ ను హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో సన్మానించి 25000/- చెక్ అందించినా జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలిద్ ముబశ్శిర్ ఉజ్ జఫర్ , స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ హఫీజ్, ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్ ఖాలిదా పర్వీన్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 12/అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని న్యూ ఆబాదిగణేష్ మండలి వద్ద గురువా రం జరిగినఅన్నప్రసాదకార్యక్రమంలో ఎల్లా రెడ్డి డి.ఎస్.పి ఎ. శ్రీనివాసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ పాల్గొని వినాయకుడికి ప్రత్యే క పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పోలీసు అధికారులను న్యూ ఆబాది గణేష్ మండలి తరఫున సన్మానించారుఈ కార్య క్రమంలో గణేష్ మండలి అధ్యక్షుడు కొండా పూర్ వెంకటేశం సెక్రటరీ వినోద్ కుమార్ కో శాధికారి చిరంజీవులు 2వ వార్డ్ కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్ గోపాల్ రావు అడ్వ కేట్ విశ్రాంత ఉపాధ్యాయులు గంగారాం కృష్ణమూర్తి కృష్ణారెడ్డి మెడికల్ఆదిమూలం సతీష్ గుప్తా మాశెట్టి వెంకటేశం మోహన్ గౌడ్ రవిగౌడ్ మనోజ్ నారాయణసెట్ సా యిలు తదితరులు కాలనీవాసులు పాల్గొ న్నారు.

## గణపతి పూజలో పాల్గొన్న..వొడ్నాల శ్రీనివాస్

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 12 అక్షరం న్యూస్:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అందులో భాగంగా గణనాథుడికి గురువారం వొడ్నాల శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలు మతాలకు అతీతంగా సోదర భావంతో వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

